జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 23,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10



# రోడ్డు వెంబడి కోళ్ల వ్యర్థాలు



**మంగపేట మార్చి 22 ప్రజాజ్యోతి:**
మండల కేంద్రం లోని కోమటిపల్లి వెళ్ళే ప్రధాన రహదారి మార్గంలో గల సంద్రోని వాగు వెంబడి మండల కేంద్రానికి చెందిన చికెన్, మటన్ షాపుల నిర్వాహకులు బాయిలర్, ఫారం కోళ్ళ వ్యర్థాలను పడేస్తున్నారు. ఆ వ్యర్థాల నుంచి వస్తున్న కంపుకు ఆ దారి వెంట వెళ్లే వారు ముక్కులు మూసుకోవాల్సి వస్తుంది. కాగా ఈ మార్గంలో ప్రయాణించే ఉదయం వాకింగ్ వెళ్ళే వారు, వాహదారులు, పాదచారులు అసౌకర్యానికి గురవుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు ఈ దారిలో రాకపోకలు సాగిస్తుంటారు. ఈ వ్యర్థాలు దుర్వాసన వెదజల్లుతున్నాయని, జబ్బులు కూడా వచ్చే అవకాశం ఉందేమోనని వాహనదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోళ్ల వ్యర్థాలను రోడ్ల పక్క పోసి ప్రజారోగ్యానికి భంగం కలిగిస్తున్న చికెన్ షాపుల నిర్వాహకులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

## – రిజ్వాన్ భాషా షేక్



**జనగామ స్టాఫ్ రిపోర్టర్, మార్చి 22 (ప్రజాజ్యోతి) :**

పదవ తరగతి పరీక్ష లు జరుగుతున్న సందర్భంగా స్థానిక ఎస్ టి మేరీస్ స్కూల్, ధర్మకంచ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలని శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్ సహాయ సంచాలకులు ( ప్రభుత్వ పరీక్షల విభాగం ), చీఫ్ సూపరింటెండెంట్ లు శోభన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ, భద్రత – మా బాధ్యత



వివరాలు 2లో..

# పాత స్థలంలోనే పంచాయతీ భవనం నిర్మించాలి



**మహాముత్తారం,మార్చి 22. ప్రజాజ్యోతి :**
కొర్లకుంట గ్రామపంచాయతీ భవనం పాత స్థలంలోనే నిర్మించాలని కొర్లకుంట గ్రామానికి చెందిన ప్రజలు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తెలియజేశారు. గత కొంతకాలంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణం గురించి వివాదం చెలరేగగా మంత్రికి శ్రీధర్ బాబుకు, జిల్లా కలెక్టరుకు ఇటీవల గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తెలియజేస్తూ సంతకాలు సేకరించి ఇచ్చారు. దీంతో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ కోసం కాటారం సబ్ కలెక్టర్ మహేంగ్ సింగ్ వచ్చారు. దీంతో ఇరు వర్గాల వాదనలు వినగా మెజార్టీ ప్రజలు పాత స్థలంలోనే భవనం నిర్మించాలని పట్టుబట్టారు. దీంతో సబ్ కలక్టర్ అక్కడినుండి వెళ్ళిపోయారు. అనంతరం ఇరు వర్గాల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ సందీప్ పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన పలు పార్టీల నేతలు



**దేవరుప్పుల మర్చి 22, (ప్రజాజ్యోతి):** దేవరుప్పుల మండలం రామరాజు పల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల నేతలు నేడు బీజేపీ చేరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను తెలంగాణ ప్రజలు విస్మరించారని, ఇప్పుడు తెలంగాణ ప్రజల చూపు బీజేపీ వైపు ఉంది అని అన్నారు. బీజేపీ తోనే దేశం అభివృద్ధి అవుతుందన్నారు. పార్టీ మారిన వారిలో మాదారపు కృష్ణ, శ్రీను, నర్సయ్య, క్రిష్ణ ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెద్దగౌని రాజు, మండల ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సంగి రాజు యాదవ్, కారుపోతుల సందీప్, అన్వేష్ నాయక్ తదితరులున్నారు.

## మృతురాలికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి




**దేవరుప్పుల మార్చి 22, (ప్రజాజ్యోతి):** దేవరుప్పుల మండలం ఉమ్మడి ధర్మపురం గ్రామ పరిధిలోని లకావత్ తండా మాజీ సర్పంచ్ కవిత–ఆనంద్ తల్లి చిలుకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రతి కార్యకర్తకు ఉండగా ఉంటానన్నారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలున్నారు.

## పుచ్చకాయ లోడ్ తో వస్తున్న ట్రాక్టర్ బోల్తా

**కొడకండ్ల రూరల్ మార్చి 22 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రం నుండి మొండ్రాయికి వెళ్లే ప్రధాన రహదారిపై కడగుట్ట తండా సమీపంలో శనివారం పుచ్చకాయ లోడ్ తో వస్తున్న ఓ ట్రాక్టర్ అదుపు తప్పి చెట్లల్లోకి దూసుకెళ్లిన బోల్తా కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ , అతని భార్యకు కు స్వల్ప గాయాలయ్యాయి. ఘటన స్థలంలో ఉన్న స్థానికులు గాయపడిన వ్యక్తులకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ప్రజల రక్షణ, భద్రత – మా బాధ్యత

**వాజేడు, మార్చి 22, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని కోయ వీరాపురం గ్రామాన్ని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ పి. శబరీష్ పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి శనివారం ఆ గ్రామాన్ని సందర్శించి ప్రజల రక్షణ, భద్రత మా బాధ్యత అని, ములుగు జిల్లా పోలీసులు ఎల్లవేళలా పాటుపడుతూ, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని గ్రామస్తులతో అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమతో పంచుకోవచ్చని, మావోయిస్టులకు ఎవరు కూడా ఆశ్రయం కల్పించవద్దని, వారుచేసే సంఘ విద్రోహ చర్యలలో పాలుపంచుకోవద్దని, అలా చేయడంవల్ల వారితోపాటు మీరు కూడా జైలు పాలు కావాల్సివస్తుందని, చట్ట ప్రకారం శిక్ష అనుభవించాలని, దానివల్ల మీ కుటుంబాలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు, మావోయిస్టులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదే విధంగా యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే డయల్ 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి రోడ్డు సరిగ్గా లేక రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని, ప్రభుత్వం తరపున రోడ్డు మంజూరు చేపించాలని, అలాగే తమ గ్రామం పరిధిలో సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు చేయాలని, మావోయిస్టుల రాకపోకలను అరికట్టాలని, తమకు రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. ప్రజల అభ్యర్థణలకు స్పందించిన జిల్లా ఎస్పీ శబరీష్ రోడ్డు నిర్మాణ విషయమై త్వరలోనే కోయవీరపురం గ్రామానికి కొత్త రోడ్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు గురించి పరిశీలిస్తామని వీలైనంత తక్కువ సమయంలో క్యాంపు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనీష్, వెంకటాపురం సిఐ బండారి కుమార్, ఎస్ఐ లు రాజ్ కుమార్, తిరుపతి, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి

**– కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి**

**మరిపెడ,మార్చి22(ప్రజాజ్యోతి)** వేసవిలో విద్యార్థులు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు తగు జాగ్రత్తలు పాటించాలని,విద్యతో పాటు శారీరక వికాసంతోనే పూర్తి స్థాయిలో అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో పది విద్యార్థులకు పరీక్ష అనంతరం మజ్జిక ప్యాకెట్లు మరిపెడ తహసీల్దార్ డి. సైదులు,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ లతో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఎండల నుంచి ఉపశమనం కోసం విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోర గంగయ్య, షేక్ అఫ్జల్, మహమ్మద్ అప్సర్,దేవరశెట్టి లక్ష్మీనారాయణ,రవికాంత్, రవి,ప్రమోద్,సర్వర్, షేక్ యాకుబ్ పాషా తదితరులు ఉన్నారు.



## నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి

**కొడకండ్ల / జనగామ, మార్చి 22 (ప్రజాజ్యోతి) :** నీటి సంరక్షణ చర్యలను చేపట్టాలని జిల్లా భూగర్భ జల శాఖ జియాలజిస్ట్ చిందం నర్సింహులు అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా కొడకండ్ల మండలంలోని హక్య తండ గ్రామంలో శనివారం రైతులకు జరిగిన అవగాహణ సదస్సులో ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలంటే మొక్కలను పెంచి వాటిని రక్షించాలన్నారు. నీటిని కాపాడుకోవాలంటే చెక్ డ్యాములను నిర్మించాలన్నారు ఇంకుడు గుంతలను ప్రతి ఇంటిలో ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు తక్కువ నీటిని ఉపయోగించి మెట్ట పంటలను సాగు చెయ్యాలని డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయాలన్నారు. భూగర్భ నిటిమట్టాన్ని పెంచటానికి రుఫ్టప్ రైన్ వాటర్, హార్వెస్టింగ్ యూనిట్స్, చెక్ డ్యాముల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం పై భావితరాలకు అవగాహన అవసరమనే ఉద్దేశ్యంతో భూగర్భ జల శాఖ సహకారంతో మార్పు సొసైటి ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతులకు మెమోటోలు అందజేయడం జరిగింది. అనంతరం రైతులు నీటి పొదుపును పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జియలజిస్ట్ ప్రసాద్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి నవ్య, గ్రామ కార్యదర్శి విద్యాసాగర్, మార్పు సొసైటి జిల్లా బాధ్యులు పొరేళ్ల లక్ష్మయ్య, కనుకు కృష్ణయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## హనుమకొండ నుండి సైకిల్ తొక్కుకుంటూ దారి తప్పివచ్చిన బాలున్ని తల్లిదండ్రులకు అప్పగించిన సీఐ పులి రమేష్. ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్

**ఎల్కతుర్తి మార్చి 22 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ మచిలీ బజార్ కు చెందిన పుట్ట కోటయ్య శ్రీ లక్ష్మీల కొడుకు శివ పవన్ ఐదవ తరగతి ఎస్ ఆర్ స్కూల్ హనుమకొండలో చదువుతున్నాడు శనివారం రోజున స్కూల్ అయిపోయిన తర్వాత సాయంత్రం అందాజ 5 30 గంటలకు సైకిల్ పై మచిలీ బజార్ లో ఆడుకుంటూ సైకిల్ పై దాదాపు 20 కిలోమీటర్ల సైకిల్ తొక్కుకుంటూ ఎల్కతుర్తి శివారు లో కు వచ్చి ఏడుస్తూ ఉండగా హెచ్ సి విటల్ రావు పి ఎస్ కి తీసుకొని వచ్చి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా సిఐ పులి రమేష్ ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శివ పవన్ నీ వారి తల్లిదండ్రులకి అప్పచెప్పనైనది



తల్లిదండ్రులు ఎల్కతుర్తి పోలీసుల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సీఐ పులి రమేష్ హెచ్ సి విటల్ రావుని అభినందించారు.

## పదవతరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ



**గార్ల, మార్చి 22(ప్రజా జ్యోతి)**
గార్ల మండలం లోని పినిరెడ్డిగూడెం గ్రామంలో పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు, ఇతర పరీక్ష సామాగ్రిని రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్వర్యంలో శనివారం విద్యార్థులకు గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కన్వీనర్ చింత కొండల్ రావు, గ్రామ పెద్దలు వి. వెంకటేశ్వర్లు,సి హెచ్. ఎల్లయ్య,ఎన్. నరసింహ నాయక్, యం. నాగమణి,మాజీ ఎంపిటీసి వి. పద్మ,బ్రహ్మ చారీ,కె. కిషన్, యూత్ నాయకులు వి. కొండయ్య,వి. శ్రీనివాస్,బి. భద్రు, కమిటీ సభ్యులు వి. సురేష్, యం. కోటి,వి. మహేష్, తదితరులు ఉన్నారు.

## తైబజార్ వేలం పాటలో దక్కిం చుకున్న షేక్ సమ్రీన్ సాలెహా



**పర్వతగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి)**
మండలంలోని అన్నారం షరీఫ్ తైబజార్ వేలం పాట ఖరారైనట్లు మండల పంచా యతీ అధికారి, అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పాక శ్రీనివాస్, తెలిపారు, శనివారం అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన తైబజార్ బహిరంగ వేలం పాటలో 5గురు సభ్యులు పాల్గొని వేలం పాట పాడగా అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన షేక్ సమ్రీన్ సాలెహా అత్యధికం గా 37 లక్షల 65 వేలకు పాట పాడి టెండర్ దక్కించుకోవడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటస్వామి పంచాయతీ కార్యదర్శి మోహిన్, బిల్ కలెక్టర్ గుండా యాకయ్య, సిబ్బంది రాంచంద్రు, పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో పాలాభిషేకం



**గణపురం మార్చి 22 (ప్రజాజ్యోతి)**
గణపురం మండలంలో బస్వరాజపల్లి ఏరియాలోని గనుల వద్ద శనివారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి. మధుకర్ రెడ్డి అధ్యక్షతన, కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ జనరల్ ఎలక్షన్స్ ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతిష్టాత్మకమైన బిసి బిల్లు మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు గాను, రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి, మంత్రివర్యులకు మరియు పిసిసి అధ్యక్షులకు, భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావుకు కృతజ్ఞతగా, అన్ని గనులు,డిపార్ట్మెంట్ల పైన పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ నాయకులు, అన్ని గనుల పిట్ సెక్రటరీలు మరియు అన్ని గనుల పిట్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటిపన్ను తగ్గింపుపై పోరుబాట పట్టిన మరిపెడ మున్సిపల్ వాసులు

**-అందరిని ఒకేలా చూడాలి**
**-మరిపెడ తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన పట్టణ వ్యాపారులు**

**మరిపెడ,మార్చి, 22 (ప్రజాజ్యోతి):**
ప్రాపర్టీ కమర్షియల్ ట్యాక్స్ అందరికి సమానంగా వేయాలని,కానీ మరిపెడ మునిసిపాలిటీలో కొంత మందికి మాత్రమే అత్యధికంగా పన్నులు వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మునిసిపల్ అధికారులు అలాంటి చర్యలు మానుకోవాలని తమ ట్యాక్స్ లను రివైజ్ చేయాలని మరిపెడ పట్టణంలోని పలు వ్యాపారులు కోరారు.ఈ మేరకు తహసీల్దార్ సైదులుకు శనివారం వినతిపత్రం అందించారు .తొలుత మరిపెడలోని రాజీవ్ సెంటర్ బొమ్మ నుంచి ఆర్ అండ్ బీ అతిథి గృహం మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. అనంతరం వారు మాట్లాడు తూ మరిపెడ పట్టణంలో రాష్ట్రంలో ఇతర పురపాలక సంఘాలకు బిన్నంగా అత్యధికంగా వ్యాపార ,వాణి జ్య వర్గాలకు ఆస్థి పన్ను విధిస్తున్నాం న్నారు. ఈ విషయమై అధికార,ప్రజా ప్రతి నిథులకు పలుమార్లు విన్నవించు కున్నాకా పట్టణంలో అశాస్త్రీయంగా ఒక్కోక్కరికి ఒక మాదిరిగా పన్ను విధిస్తున్నారని ఆరోపించారు.పన్ను తగ్గింపు విషయమై శాస్త్రీయ విధానం అమలు చేసి అన్ని వర్గాల వారిని పరిగణలోకి తీసుకొని పన్ను




మదింపుపై పరిశీలన చేయాలని, పెంచిన పన్నుల వసూళ్ల ప్రక్రియ తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల నాగేశ్వర్ రావు,బోనగిరి సురేష్, ఉప్పల వెంకటేశ్వర్లు,గర్రెపల్లి కాంతా రావు, శ్రీరంగం శ్రీనివాస్,రాజమాత మధు, వంగవీటి భద్రయ్య,తల్లాడ వెంకన్న, రాకేష్,ఇంజమూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## కొండలమ్మ జాతరక్కు ముందే బిటి రోడ్డు నిర్మించాలి

**స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పందించాలి, సిపిఎం గ్రామశాఖ అధ్వర్యంలో కంకర రోడ్డు పై ఆందోళన**



**గార్ల,మార్చి 22(ప్రజా జ్యోతి)**
గార్ల మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలో ఉన్న కొండలమ్మ దేవాలయంలో ఉగాది జాతర సమీపిస్తున్న తరుణంలో కంకర తేలిన రోడ్డు పై భక్తులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని వెంటనే బిటి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిపిఎం మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి లు డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ అధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి కంకర తేలిన రోడ్డు పై రాస్తారోకో నిర్వహించారు. స్దానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య,సంబంధిత అధికారులు స్పందించి జాతరకు వచ్చే భక్తులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య,మాజీ ఎంపిటీసి వి పద్మ,సభ్యులు కె. బాల,వి. వీరభద్రం, గ్రామ పెద్దలు వెంకటరెడ్డి, బ్రహ్మ చారీ,వీరేశం,సిపిఎం శ్రేణులు వి. సురేష్,ఆరోగ్యం,మంగమ్మ, ఝూన్సీ,నాగమణి,సరోజన,సాయి,సమీప ప్రాంతాలకు చెందిన ప్రజలు ఉన్నారు.

## రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**-గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ**
**-అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్**

**సంగెం,గీసుగొండ, మార్చి22(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్న తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతు న్నట్లు గీసుగొండ మండ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు తుమ్మన పల్లి శ్రీనివాస్ తెలిపారు. ఉగాది రోజున సూర్యపే ట లోని మట్టపల్లి ఆలయం నుంచి పేద ప్రజలకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ పథకము ద్వారా రెండు కోట్ల మందికి పైగా లబ్ధిదారులు 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందుకొనున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా మరో మారు సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని రుజువైంద న్నారు . పేద ప్రజలకు ఉగాది నుండి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించడం చారిత్రాత్మక నిర్ణయ ం అని,ఈ



పథకం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల గుం డెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియా డారు. ేషన్ కార్డుదారు లకు సన్నబియ్యం అందించనున్న సీఎం రేవంత్ రెడ్డికి ఉపముఖ్యవ ంత్రి బట్టి విక్రమా ర్కకి పౌరసరఫ రాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలంగాణ పేద ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతుంన్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

## ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ని సద్వినియోగం చేసుకోవాలి

**-అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి**



**గణపురం ప్రజాజ్యోతిమార్చి22**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి అన్నారు. గణపురం మండలం చేల్పూరు గ్రామపంచాయతీ లో శనివారం ఎల్ఆర్ఎస్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అద్భుతమైన అవకాశాన్ని కల్పించిందని ఎల్ఆర్ఎస్ కట్టే ఫీజుపై 25% రాయితీని ప్రకటించింది అన్నారు. ప్రజలందరూ ఎల్ఆర్ఎస్ కట్టి తమ భూములను క్రమబద్ధీకరించుకోవాలని ఆమె కోరారు. ఎవరికైనా ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సంప్రదించాలన్నారు. ఎల్ ఆర్ఎస్ కట్టడం వల్ల భవిష్యత్తులో బిల్డింగ్ పర్మిషన్లు సులభంగా తీసుకోవచ్చు అన్నారు. మార్చి 31 వరకు మాత్రమే 25% రాయితీ అవకాశం ఉందని కావున ప్రజలందరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్, ఎంపీడీవో భాస్కర్, టీపిఓ సునీల్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# రేపు జరగనున్న ఉద్యమ కారుల చైతన్యయాత్రను విజయవంతం చేద్దాం

-ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు రవీందర్

**హసన్ పర్తి, మార్చి-22(ప్రజాజ్యోతి):**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని జయశంకర్ పార్కు వద్ద జరుగబోయే ఉద్యమకారుల చైతన్య యాత్ర కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని హనుమకొండ జిల్లా అధ్యక్షులు బాషబోయిన రవీందర్ యాదవ్ ఒక పత్రిక ప్రకటలో పిలుపు నిచ్చారు. జిల్లాలో ఉన్నటువంటి మలి దశ ఉద్యమకారులు, ఉద్యమాల పోరుగడ్డ కాకతీయ యూనివర్శిటి ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా తమ హక్కుల కోసం తప్పకుండా హాజరకావాలని రవీందర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టి, ఉద్యమకారులకు హామీ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం, 25వేల పెన్షన్, గుర్తింపు కార్డు, ఉచిత బస్ పాస్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ చిలువేరు రమేష్, హసన్ పర్తి మండల అధ్యక్షులు బుర్ర రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు తొడేటి బాబు, ప్రధానకార్యదర్శి నాగరాజు, జిల్లా మీడియా అధికార ప్రతినిధి రామంచ మధుకర్, జిల్లా అధికార ప్రతినిధి పబ్బు రాజేందర్, జిల్లా నాయకులు ప్రభాకర్, భిక్షపతి, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.



# కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవ ర్యాలీ సదస్సు

**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల పిల్లలచే కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ర్యాలీ, సదస్సు నిర్వహించారు. పాలంపేట జడ్పీ హై స్కూల్ ఇంచార్జి హెడ్ మాస్టర్ వీరేందర్, పంచాయతీ సెక్రెటరీ రేవతి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం పాలంపేట గ్రామ పంచాయతీ ఆవరణంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సిహెచ్ శ్రీనివాస్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ భవ్య బిఏఎంఎస్, పాలంపేట సబ్ సెంటర్ ఏఎన్ఎం సూర్య కాంత, ములుగు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ నుండి బి. శిరీష హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనం నిజ జీవితంలో మనం ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలంటే ప్రతి నీటి బొట్టును, ప్రకృతి నుండి వచ్చే ప్రతి నీటిచుక్కను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మానవ శరీరంలో 80 శాతం నీరు ఉంటుందని, అట్టి నీరు సురక్షితమైన ఉండాలని సూచించారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరం కెమికల్ ఎరువులు, పెస్టిసైడ్స్ మందులు వాడకం వలన ప్రతి నీటిబొట్టు కలుషితం అవుతుందని అన్నారు. దీని వల్ల మనుషులతో పాటు పశు పక్షాదులు కూడా అనేక రకాలైన వ్యాధులకు గురవుతున్నాయని అన్నారు. ప్రతి నీటి బొట్టు మనం రక్షించుకొని దానిని మంచినీటి జలసిద్ధి కేంద్రాల ద్వారా సురక్షితమైన నీటిని తీసుకొని త్రాగుతూ అందరం ఆనందంగా ఉండాలన్నారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలకు ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమం సందర్భంగా వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. వారు వేసిన డ్రాయింగ్స్ డ్రాయింగ్ షార్ట్స్ ద్వారా ఈ సమావేశంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సిహెచ్ శ్రీనివాస్, పాలంపేట జడ్పీ హైస్కూల్ ఇంచార్జి హెడ్ మాస్టర్ ఎస్. వీరేందర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రాజిరెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రటరీ రేవతి, సబ్ సెంటర్ఏఎన్ఎం సూర్యకాంత, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శిరీష, డాక్టర్ భవ్య బిఏఎంఎస్, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ బొడ్డుపల్లి నాగరాజు, ఆపరేటర్ రాజేష్, కారోబార్ గుత్తికొండ రవి, బుర్ర మహేష్, కమిటీ చైర్మన్ గాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ బాయ్స్ హాస్టల్ వాచ్ మాన్ అదృశ్యం



**వాజేడు, మార్చి 22, ప్రజాజ్యోతి:**
ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో వాచ్ మాన్ గా పనిచేసే చేతల భాస్కర్ 36 సంవత్సరాల వయస్సు గల అతడు ఈనెల 12వ తేదీ రాత్రి 11:30 గంటలకు ఇంటికి వస్తానని చెప్పి ఇంటికి రాకపోవడంతో ఆచూకీ కోసం బంధువులను, కుటుంబ సభ్యులను, స్నేహితులను అడిగినప్పటికీ సమాచారం లభించకపోవడంతో అతని భార్య చేతల ప్రియాంక ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. ఇతని ఆచూకీ తెలిసినవారు వాజేడు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి సిపిఐ (ఎం)



**పాలకుర్తి మార్చి22(ప్రజా జ్యోతి )**
అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు లు. పెన్షన్స్. ఇళ్ల స్థలాలు ఇండ్లు ఇవ్వాలని సిపిఐ (ఎం )జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలం లోని ఈరవెన్ను గ్రామంలో ప్రజల సమస్యల పై సిపిఐ (ఎం )ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలు చేస్తామని అధికారంలోకి వచ్చారని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు రేషన్ కార్డ్ లు పెన్షన్స్ ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, ప్రజా సమస్యలు పట్టించుకోనందున వారిని ఓడించి కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చి 16 నెలలు గడిచిన పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సి పి ఐ (ఎం ) ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు రాక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఏదునూరి మదార్, గ్రామ నాయకులు కొనుకటి బుచ్చయ్య, కొంతం నాగరాజు, మహేందర్, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యం డాక్టర్ వినిత

-రసాయన శాస్త్రంలో డాక్టర్ పట్టా సాధించిన యువతి

-హర్షం వ్యక్తం చేస్తున్న ల్యాబర్తి ప్రజలు



**వర్ధన్నపేట మార్చి 22 (ప్రజా జ్యోతి) :**
మనిషి జీవితంలో క్రమశిక్షణతో కూడిన పట్టుదల గెలుపుకు సోపానం అవుతుందని నిరూపించారు. విద్యా కుసుమం బడితపురం వినిత. వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామానికి చెందిన బడితపురం పద్మ - ఉపేందర్ దంపతుల కుమార్తె వినిత.. చిన్నతనం నుండే చదువుపై మక్కువ పెంచుకుంది. జఫర్గడ్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 10వ తరగతి వరకు చదివింది. పదిలో అత్యుత్తమ మార్కులు సాధించడంతో హన్మ కొండ ఎస్సార్ కాలేజీలో ఇంటర్ చదవడానికి ఫ్రీ సీట్ వచ్చింది. అందులోనూ ప్రతిభ కనబరచడంతో స్వల్ప ఫీజుతో చైతన్య యూనివర్సిటీలో డిగ్రీ చదవడానికి అవకాశం లభించింది. దాంతో చదువులో ఉన్నతంగా రాణించాలనే సంకల్పంతో డిగ్రీ పూర్తి చేసి అందులోనే రసాయన శాస్త్ర విభాగంలో సింథసిస్ అండ్ బయోలా జికల్ ఎవాల్యూయేషన్ ఆఫ్ సమ్ నావల్ పైరాజోల్, తాలజైన్ అండ్ క్వినోక్సిలిస్ డెరివేటివ్స్ అండ్ దెయిర్ మాలిక్యూలర్ డాకింగ్ స్టడీస్, అనే అంశంపై ప్రొఫెసర్ బి శ్రీనివాస్ పర్యవేక్షణలో పరిశోధన చేసింది. తీసుకున్న అంశంపై పరిశోధన విజయవంతంగా పూర్తి చేయడంతో శనివారం హైదరాబాద్ లోని చైతన్య యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్ఐపి ఈఆర్ గౌహతి డైరెక్టర్, పీ హెచ్ డి ఎఫ్ఆర్ఇఎస్ లండన్ డాక్టర్ యుఎస్ఎన్ మూర్తి, టూరిజం, షుగర్, లేబర్, ఎంప్లాయిమెంట్ మాజీమంత్రి ఈ పెద్దిరెడ్డి చేతుల మీదుగా వినిత పీ హెచ్ డి డాక్టర్ పట్టా తీసుకున్నారు. దీంతో యూనివర్సిటీ ఛాన్సలర్సి డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి, చీఫ్ అడ్మనిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక రెడ్డి, కుటుంబ సభ్యులు గ్రామస్తులు వినితకు అభినందనలు తెలిపారు...

## బిఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి మార్చి 22(ప్రజా జ్యోతి) :**
మండలంలోని బొమ్మెర గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండ చంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందిన వారి కుటుంబాన్ని శనివారం పరామర్శించి ఆర్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరుమలగిరి గ్రామ నాయకులు మట్ట శ్రీను ప్రమాదవశాస్తూ ఆక్సిడెంట్ అయిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించినారు. అనంతరం మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడద్దని సమస్యలు వస్తేయి పోతాయి ధైర్యంగా ఉండాలని కార్యకర్తలను కాపాడు కుంటానని తెలిపారు. వారితో మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల చేయూత

**-అజయ్ కుటుంబానికి ఆర్థిక సాయం**

**-ఆమత్స్యపారిశ్రామిక శ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు బత్యం లక్ష్మయ్య**



**మరిపెడ,మార్చి22(ప్రజాజ్యోతి)**

ప్రమాదవశాత్తు మృతి చెందిన బత్యం అజయ్ కుటుంబానికి ఆయన స్నేహితులు పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయాన్ని అందించి చేయూతనిచ్చారు .శనివారం ఎల్లంపేట గ్రామంలో అజయ్ కుటుంబాన్ని పూర్వ విద్యార్థులు పరామర్శించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక శ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు బత్యం లక్ష్మయ్య ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. ఈనెల 18 తారీఖున సాయంత్రం ఐదు గంటల ప్రాంతాన్ని కరెంట్ షాక్ తో మృతి చెందిన బత్తెం శ్రీను కుమారుడు అజయ్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ అజయ్ కుటుంబానికి మానవతవాదులు ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం తమ వంతు కర్తవ్యం గా ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఆపద సమయంలో ఆర్థిక సాయం అందించి పేద కుటుంబాలను ఆదుకోవడం అనేది చాలా మంచి పరిణామని దీనివల్ల ఆ కుటుంబాలకు ధైర్యం కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ సందర్భంగా 2019-2020 టెన్త్ క్లాస్ బ్యాచ్ ఎల్లంపేట వారు చత్రపతి శివాజీ యూత్,ఎల్లంపేట యువసేన యూత్ ఎల్లంపేట వారు తమ వంతు సహకారంగా ఆ కుటుంబానికి ఆర్థిక సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ సొసైటీ సభ్యులు కుల సంఘ పెద్దలు,అజయ్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి, మార్చి 22, ప్రజా జ్యోతి**

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. రాయపర్తి మండల కేంద్రంలోకస్రబోయిన సాయమ్మ , కస్రబోయిన కొమురయ్యలు ఇటీవల మరణించగా, శనివారం వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి. ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు. మాది జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, బి. ఆర్. ఎస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామచంద్ర, బి. ఆర్. ఎస్ సీనియర్ నాయకులు బందెల బాలరాజు, మర్రి వెంకటేశం చందు రాము, యూసఫ్ కార్యకర్తలు ,యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలకు ముగ్గు పోసే కార్యక్రమం



**పర్వతగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి)**

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, హసన్పర్తి మండలాల పరిధిలోని పలు గ్రామాల లో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఇంకుడు గుంతలకు ముగ్గు పోసే కార్యక్రమం నిర్వహించారు.

# నేడు ములుగులో జరిగే విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి

**-కాడపాక శ్యామ్ మాదిగ**

**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**

30 ఏళ్ల సుదీర్ఘ దండోరా ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగబోతున్న ఈ విజయాన్ని ప్రధానంగా మాదిగ అమరవీరులకు అర్పిస్తూ తన జీవితాన్ని సమాజానికి త్యాగం చేసిన పద్మశ్రీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఆదివారం ములుగు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ పిలుపునిచ్చారు. పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని భారీ శాంతియుత విజయోత్సవ ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని, మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నెరవేరి అమలు అవుతున్నందుకు స్వాగతిస్తూ భారీ సాంస్కృతిక శాంతియుత విజయోత్సవ భారీ ర్యాలీకి పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వెంక టాపూర్ మండల అన్ని విభాగాల అధ్యక్షులు,మండల సీనియర్ నాయ ఒకులు,గ్రామ అధ్యక్షులు,ప్రతి దండో రా కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## గణపురం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన విచ్చేస్తున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 22**

గణపురం మండలంలో మైలారం ఎస్సీ కాలనీలో రూ. 9 లక్షలతో సీసీ నిర్మాణ పనులకు శంకుస్థాపన. మైలారం లో రూ. 300 లక్షలతో %గాజౌణ% రోడ్డు అయోధ్యపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన గాంధీనగర్ లో రూ. 4 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన రోడ్డు గాంధీనగర్ నుండి రూ. 10 లక్షలతో మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ వయా స్మశానవాటిక వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కర్కపల్లి లో రూ. 5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. లక్ష్మారెడ్డిపల్లిలో రూ. 5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. లక్ష్మారెడ్డిపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. బుర్రకాయల గూడెంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. గణపురం లో రూ. 40.50 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. గణపురం లో రూ. 19.50 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. గణపురం గ్రామ పంచాయతీ ఆవరణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(సెర్ఫ్) వారి ఆధ్వర్యంలో మహిళలకు వడ్డీలేని రుణాలు జంబో చెక్కు పంపిణీ. కొత్తపల్లి నుండి రూ. 80 లక్షలతో మండల కాంప్లెక్స్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. బుద్దారం లో రూ. 72 లక్షలతో సైడ్ డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన. బుద్దా రంలో రూ. 200 లక్షలతో బుద్ధారం నుండి పొట్టిగుట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. సీతారాంపూర్ లో రూ. 15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. అప్పయ్యపల్లిలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. నగరంపల్లి లో రూ. 10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. ధర్మారావుపేటలి లో రూ. 5 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. రుశురాంపల్లిలి లో రూ. 5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. వెంకటేశ్వర్లపల్లిలి లో రూ. 5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. జంగుపల్లి లో రూ. 5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన. రవినగర్ లో రూ. 5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన. బస్వరాజుపల్లిలో రూ. 10 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. చెల్పూరులో రూ. 10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. చెల్పూర్ లో రూ. 10 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన. కార్యక్రమల లోపాల్గొంటారు. కావున కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు అన్ని గ్రామాల్లోనే గ్రామ కమిటీ అధ్యక్షులు మహిళ నాయకులు యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయగలరని కోరుచున్నము.

# ప్రభుత్వ భూమి ని స్వాధీనపర్చుకోండి..

**నర్సంపేట/మార్చి 22/ప్రజాజ్యోతి**

నర్సంపేట పట్టణంలోని 121 సర్వేనెంబర్ భూమిని కొందరు అధికార పార్టీ నాయకులు ఆక్రమణకు గురిచేసి అక్రమ కట్టడాలు కట్టడాన్ని నిరసిస్తూ బొందబడిలోని వాటర్ ట్యాంక్ ని ఎక్కి దళిత నాయకులు, మహిళలు కమిటీ సభ్యులు నిరసన తెలియజేసినప్పుడు ఆర్డిఓ, ఎమ్మార్వో స్పందించి అక్రమ కట్టడాలను నిలిపివేస్తామని మాట ఇచ్చారు. వారికి ధన్యవాదాలు. కానీ ఈ అక్రమ కట్టడాలను నిలిపివేయడాన్ని పూర్తిగా నమ్మలేని పరిస్థితిలో ఉన్నాము, ఎందుకంటే అక్కడ బిల్డింగ్ నిర్మించడానికి కావలసిన పిల్లర్లు ఇతర ఇతర సామాగ్రి అంతా కూడా అలాగే ఉంది పిల్లర్లను నామాత్రంగా పక్కకు ఒరిగి ఇవ్వడం జరిగింది. ఇది మళ్ళీ ఏ రాత్రులు వాళ్ళు కట్టే పరిస్థితి ఉందని అధికారులకు మేము విన్నవించుకున్నాము కానీ పూర్తి స్థాయిలో అక్కడ ఉన్న కట్టడానికి సంబంధించిన మెటీరియల్స్ అన్ని కూడా ఖాళీ చేయించి చదును చేసి ఆ భూమిని ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము. చుట్టూ హద్దులు పెట్టి సరి చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే 15 సంవత్సరాల క్రితం ఇదే భూమిలో గుడిసెలు వేసినప్పుడు 22 దళితులపై కేసులు పెట్టి ఏడు సంవత్సరాలకు పైగా కోర్టు చుట్టూ తిరిగి అనేక రకాలుగా సామాజికంగా ఆర్థికంగా నష్టపోయాము కావున ఇట్టి భూమిని పేదలుగా ఉండబడిన దళితులకు పట్టాలు ఇచ్చి మాకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేయడం జరిగింది గత ప్రభుత్వం అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇవ్వడం వల్ల మేమందరం వెనక్కి తగ్గాము, కానీ ఇప్పుడు అది కొంతమంది అక్రమార్కుల చేతిలోకి వెళ్తుంటే ఊరుకునేది లేదని అనేకమంది అధికారులను కలిసినప్పటికీ నీ ఫలితం లేకపోవడం వల్ల స్థానిక పట్టణంలోని వాటర్ ట్యాంక్ ను ఎక్కి నిరసనను తెలియజేస్తే ఆర్డీవో , ఎమ్మార్వో, వచ్చి ఆ భూమిని తప్పకుండా కాపాడుతామని మాట ఇవ్వడం జరిగింది. ఆ మాట ప్రకారమే ఈరోజు మళ్లీ ఆర్డిఓ కలిసి దళిత పేదలైన మాకు కేసుల పాలైన మాకు మరి కొంతమంది దళిత కుటుంబాలకు ఈ భూమిని ఇచ్చి పట్టాలు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. లేదంటే మా అందరికీ అంబేద్కర్ భవనాన్ని నిర్మించి ఇవ్వాల్సిందిగా ఈరోజు ఆర్డీవో కోరడం జరిగింది. ఇకపై ఎట్టి పరిస్థితుల్లో కొంతమంది భూకబ్జాదారులకు దారతత్వం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదని మరొక మారు ఆర్డిఓ విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ అధ్యక్షులు గనిపాక సంజీవ, అధ్యక్షులు మంద ప్రకాష్, రాంనగర్ కుల పెద్దలు మాదాసి సదానందం, మాదిగ అభివృద్ధి కమిటీ జనరల్ సెక్రెటరీ మంద ప్రభాకర్,వేల్పుగొండ రాజు, బొచ్చు వరమ్మ,గొర్రె శాంతి బాబు,బోడ సంజీవ,కొమ్ముల నవీన్,మంద ప్రసాద్,ఈదుల స్వామి,గనపాక రవితేజ, పసునూరి యశోద,కంజర్ల మంగమ్మ,గనపాక ఇందిరా, హనుమకొండ రమేష్, గోల్కొండ కమల,ఈదుల స్వామి,గాదె ఇసాక్, మొదలగు వారందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రపంచ నిటి దినోత్సవం సందర్భంగా ఇంకుడు గుంతల నిర్మాణం



వర్ధన్నపేట మార్చి 22 (ప్రజా జ్యోతి):

ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలో మరియు హాస్పిటల్ లో ఇంకుడు గుంతలకు ముగ్గు పోయించిన మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ నందు మరియు మున్సిపల్ కార్యాలయంలో వర్షపు నీటిని ఒడిసిపట్టుటకు గాను మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిడెంట్ డా. రామ్ మూర్తి, ఆర్.ఎం.డా. విజయ్ కుమార్ మున్సిపల్ ఆర్.ఐ శ్రావణ్ కుమార్, శానిటర్ ఇన్స్పెక్టర్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం

**నీటిని సంరక్షిద్దాం కరువును తరిమికొడదాం**



**రాయపర్తి, మార్చి 22, ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం, వరంగల్ జిల్లలో ప్రపంచ నీటి దినోత్సవం మార్చి 22ను పురస్కరించుకొని, వరంగల్ జిల్లా భూగర్భజల శాఖ సహకారంతో, మార్పు సొసైటీ ఆధ్వర్యంలో శనివారం రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో, నీటిని సంరక్షిద్దాం కరువు తరిమికొడదాం అంటూ ర్యాలీని నిర్వహించారు. అనంతరం రైతులకు, పాఠశాల విద్యార్థులకు నీటి సంరక్షణ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జీయో జలిస్ట్ బైరి రవి, భూగర్భ శాఖ జిల్లా అధికారి మెరుగు అశోక్, క్లస్టర్ ఏ.ఈ.ఓ పసరగొండ మనశ్విని, విచ్చేసి మాట్లాడారు. రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే గొప్ప వరం నీరేనన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవడం ద్వారా ఎక్కువ విస్తీర్ణం సాగు చేసుకోవచ్చన్నారు. రైతులు అధునాతన పద్ధతులను పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. పంట మార్పిడి చేసుకుని అధిక లాభాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో, మార్పు సొసైటీ వరంగల్ జిల్లా కో- ఆర్డినేటర్ పోరెల్ల విప్లవ్, అడిషనల్ కో- ఆర్డినేటర్ లు, గాదేపాక శ్రీనివాస్, తోడేటి అంజనేయులు, రాయపర్తి సొసైటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, హైడ్రాలజిస్ట్ సర్దార్ గురుదేవ్ సింగ్, క్లస్టర్ ఏ .ఈ .ఓ. లు క్రాంతి, సాయి, సామాజిక కార్యకర్తలు పోలేపాక బిక్షపతి, చిన్నపాక రాంబాబు, గ్రామ రైతులు, గొల్లపల్లి సదా శ్రీనివాస్, లెక్కల నారాయణరెడ్డి, సుభాష్ రెడ్డి, మూడుకే యాకయ్య, బూడిద రవి, పోలేపాక శ్రీను, కందుకూరి రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**-అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తాం**

**-ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలి**

**-ఆలయ కమిటీ**



**మరిపెడ,మార్చి22(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ బంగ్లాలోని శ్రీ సీతారామాంజనే స్వామి దేవస్థానం షష్టమ(6వ)వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను శనివారం దేవాలయంలో ఆలయకమిటీసభ్యలు ఆవిష్కరించారు. ముందుగా ఆహ్వాన పత్రికను ఆలయ అర్చకులు పరాశర సుదర్శన్ బట్టార్ ఉత్సవమూర్తల విగ్రహాల ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎప్రిల్ 2వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఈ స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఇన్చార్జి గంట్ల రంగారెడ్డి, సెక్రటరీ వుల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానం నిర్మించి 6 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. బ్రహ్మోత్సవాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలనివారుకోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల నాగేశ్వరావు,వెంపటి వెంకటేశ్వర్లు, బోనగిరి సత్యనారాయణ,వెంపటి కృష్ణమూర్తి,మచ్చా వెంకట నర్సయ్య, బోడ రూప్లా నాయక్,వెరమరెడ్డి నర్సింహరెడ్డి,తల్లాడ మురళి,ఉప్పల కృష్ణమూర్తి,కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి,గుండగాని బాబురావు,గూడూరు నాగేశ్వరరావు,వుల్లి విద్యారాణి,బురుగ దిలీప్ కుమార్,భక్తులు గర్రెపల్లి జానకీరాములు,గోలి శ్రీనివాస్,తల్లాడ మురళి,గర్రెపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 27 న కొడకండ్ల అంగడి వేలం పాట నిర్వహణ

**కొడకండ్ల/జనగామ, మార్చి 22 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే అంగడికి 2025 - 2026 సంవత్సరానికి సంబంధించిన వేలాన్ని ఈనెల 27 గురువారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో, మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి మహేష్ తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు 20వేల రూపాయల డిడి, లేదా నగదు ఈనెల 26 వరకు చెల్లించి, టెండర్ షెడ్యూలు 1000 రూపాయలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఒక ప్రకటన లో తెలిపారు.

# విద్యుత్ అంతరాయం లేకుండా జాగ్రత్తలు పాటించాలి

**-విద్యుత్ శాఖ సీఈ రాజు చౌహాన్**

**-ఎల్లంపేట సబ్‌స్టేషన్ పరిధిలో మరో బ్రేకర్ ప్రారంభం**



**మరిపెడ,మార్చి22(ప్రజాజ్యోతి)** వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా పలు జాగ్రత్తలుపాటించి, నాణ్యమైన విద్యుత్ అందించాలని విద్యుత్ శాఖ సీఈ రాజు చౌహాన్ అన్నారు. శనివారం మరిపెడ మండలం ఎల్లంపేట సబ్ స్టేషన్ పరిధిలోని ఎల్లంపేట,సోమ్లతండాకు గ్రామాలను వేరు చేస్తూ విద్యుత్ అంతరాయం తగ్గించడంతో భాగంగా రూ. 8.79 లక్షలు మరో బ్రేకర్ను ఏర్పాటు చేయగా సీఈ రాజు చౌహాన్ ప్రారంభించారు. అదేవిధంగా గిరిపురం,ఎల్లంపేట, పెద్దనాగారం విద్యుత్ సబ్ స్టేషన్లను మండలంలోని నీలికుర్తి గ్రామం వద్ద పై మూడు సబ్ స్టేషన్లను రూ. 3.26 లక్షలతో(పోల్ పోల్ స్ట్రక్షర్) అనుసందానం చేయడం జరిగిందన్నారు. దీంతో ఏదైన ఒక సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పాడినప్పటికి మిగిలి రెండు సబ్ స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా ఇచ్చే విధంగా అనుసందానం చేసినట్లు తెలిపారు. ఆనెపురం స్టేజీవద్ద రూ. రూ. 2.25 లక్షలతో 4 కేపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేసిన లోవోల్టేజి చెక్ పెట్టినట్లు చెప్పారు. విద్యుత్ అంతరాయానికి తొర్రూర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారుల చేస్తున్న కృషిని సీఈ రాజు చౌహాన్ అభినందించాడు. ఈ కార్యక్రమంలో విద్యుత్శాఖ జిల్లా అధికారి జి.నరేష్, ఎంఆర్టీ సునీతాదేవి,డీఈ మధుసూదన్,ఎల్లంపేట ఏఈ బి.అజయ్,లోక్నాథెడ్డి,సబ్ ఇంజనీర్ రుబీనా లైన్ ఇన్స్పెక్టర్లు,లైన్ మెన్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి..

**-వీకెండ్ పార్టీ ప్రాణం తీసింది.**



**ఆత్మకూరు, మార్చి 22 (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందాడు. వీకెండ్ పార్టీ కి వెళ్లి వస్తుండగా జరిగిన ప్రమాదంలో ఓ ఇంజనీరింగ్ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడు శివారు ప్రాంతంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కాకతీయ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదివే విద్యార్థి స్పాట్లో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారిపై ట్రాక్టర్ ను ఢీ కొట్టి బి. టెక్ విద్యార్థి బుర్ర రంజిత్ కుమార్ (21) మృతి చెందాడు. జాతీయ రహదారిపై ట్రాక్టర్ వే బ్రిడ్జి కాంటా వేసుకొని , రహదారి దాటుతున్న క్రమంలో ఢీ కొట్టిన ద్వి చక్ర వాహనం. ద్విచక్ర వాహనం పై యువకుడితో అతని స్నేహితురాలు మరో యువతి ప్రయాణం చేస్తుంది.. ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి స్వస్థలం హుస్నాబాద్ దగ్గర రేగొండ, పర్యాటక ప్రదేశాలు చూసుకొని వస్తుండగా ఘటన జరిగింది.

# పర్వతగిరి గురుకులంలో వైభవంగా వార్షికోత్సవం



పర్వతగిరి మండలంలోని పీఎం-శ్రీ టిజిఎస్ డబ్ల్యూ ఆర్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అపర్ణ ఆధ్వర్యంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను, ప్రతిభను ప్రదర్శిస్తూ ఈ వేడుకను మరింత ఉజ్వలంగా మార్చారు. “పర్వతగిరి బీట్స్” - స్వయంగా రూపొందించిన సంగీత ప్రదర్శన విద్యార్థులు స్వయంగా రాసిన పాటలను, తమకు అందుబాటులో ఉన్న సాధనాలతో స్వరపరిచిన బీట్స్ ప్రదర్శన అందరినీ అబ్బురపరిచింది. “మిలే సుర్ మేరా తుమ్హారా” - ఏకత్వ సందేశంతో నృత్య ప్రదర్శన భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబిస్తూ, భారతదేశ సంప్రదాయ వైవిధ్యాన్ని ప్రతినిధిస్తూ విద్యార్థులు “మిలే సుర్ మేరా తుమ్హారా” పాటకు విశేషంగా నృత్య ప్రదర్శన ఇచ్చారు. ప్రతీ రాష్ట్రపు ప్రత్యేకతలు, వేషధారణలతో చేసిన ఈ నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది

**· “ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్”**

ఈ సందర్భంగా హర్యానా రాష్ట్ర జీవన విధానం, భాష, ఆహారపు అలవాట్లు, వేషధారణ, ప్రముఖ ప్రదేశాలు వంటి విశేషాలను హర్యానా థీమ్ బోర్డ్ ద్వారా ప్రదర్శించారు. భారతదేశ పటంలో విద్యార్థుల వినూత్న ఆవిష్కరణ దాదాపు 25 అడుగుల పొడవు ఉన్న భారతదేశ పటాన్ని రూపొందించి, ప్రతి రాష్ట్రాన్ని అందులో వివరించడంతోపాటు, ప్రత్యేకతలను తెలియజేస్తూ విద్యార్థులు అద్భుతమైన విజ్ఞానప్రదర్శన ఇచ్చారు. విద్యార్థులు రూపొందించిన ఉత్తమ ప్రాజెక్టుల ప్రదర్శన, పలు పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి జోనల్ ఆఫీసర్ శ్రీమతి స్వరూప రాణి , పర్వతగిరి మండలం ఎమ్మార్వో వెంకటస్వామి , ఎంపీడీవో శ్రీ శంకర్ , ఎంఈఓ శ్రీ లింగారెడ్డి , పేరెంట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కుమారస్వామి, పేరెంట్స్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు హర్యానా నృత్య ప్రదర్శన, కరాటే క?శల్య ప్రదర్శన, యోగాసనాలు, పిరమిడ్ శిల్పాలు వంటి వినూత్న కార్యక్రమాలతో ఆహ్వానితులను అలరించారు. ఈ సందర్భంగా జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి , విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపల్ అపర్ణ నాయకత్వాన్ని, టీచింగ్ స్టాఫ్ కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభకు, గురుకుల విద్యా ప్రమాణాలకు అద్దం పట్టింది.

# పూర్వ విద్యార్థుల చే పాఠశాలకు కార్పెట్ బహూకరణ




**మరిపెడ,మార్చి22(ప్రజాజ్యోతి)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ 1999-2000 సం. పదవతరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలకు పదివేల రూపాయల విలువ గల కార్పెట్ ను శనివారం బహుకరించారు. ఇటీవల పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ను ఘనంగా నిర్వహించుకుని ఆ సమ్మేళనంలో తీర్మానించుకున్న మేరకు పూర్వ విద్యార్థులు బయ్య భాస్కర్,ఏలేటి ఉపేందర్,షేక్ అజీజ్ పాషా,సూదగాని రాజేశ్వరి,భవానీ ల బృందం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ కి శనివారం కార్పెట్ ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలతో పూర్వ విద్యార్థుల బంధం విడదీయలేనిదని,తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమని, వీరిని ఆదర్శంగా తీసుకొని పూర్వ విద్యార్థులందరూ పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధనాచారి,దేవులా,శ్రీశైలం,నెహ్రూ, స్వప్న,శౌరి,ప్రసాదరావు,సారయ్య, జహేదా బేగం,బాబురావు,అనిత,సుధ పాల్గొన్నారు.

## వేసవిలో ఉపాధి కూలీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

**- అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**

**- ధర్మారావుపేటలో ఉపాధి హామీ పనుల పరిశీలన**



**గణపురం ప్రజాజ్యోతి మార్చి 22** వేసవిలో ఉపాధి హామీ పని స్థలాల వద్ద కూలీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం గణపురం మండలం ధర్మారావుపేట గ్రామం లో జరుగుతున్న రోడ్డు పనులను అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ, నరేష్ ఎంపీడీవో భాస్కర్ లు పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి కూలీలకు పలు సూచనలు చేశారు. కొలతల ప్రకారం కూలీలు పని చేసి రూ. 300 వేతనం పొందాలని అన్నారు కూలీలు ఎండలో పనిచేయడం వల్ల వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్ లను పంపిణీ చేశారు. వారి వెంట ఏపీఒ రాజు,పంచాయతీ కార్యదర్శి షఫీ, బి టి ఎఫ్ రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**సంగెం,మార్చి22(ప్రజాజ్యోతి):** మండలంలోని లోహిత గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యుడు బొమ్మగాని రవీందర్ గౌడ్ ఇటీవల మృతి చెందగా సంగెం మండల కౌండిన్య పరఫతి సంఘం సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళీర్పించారు. నిబంధనల ప్రకారం మృతుని కుటుంబంకు పది వేల రూపాయలను సంఘం ప్రతినిధులు శనివారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గుళ్ళపల్లి ఉమెందర్ గౌడ్ చెరుకు యాదగిరి గౌడ్ కత్తి రమేష్ గౌడ్ గుళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ గణకుడు మచ్చ వెంకన్న గౌడ్,గౌడ సంఘం పెద్దలు రంజిత్ గౌడ్,రఘు గౌడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## డాక్టర్ పేసరు విజయచందర్ రెడ్డిని పరామర్శించిన బీజేపీ నాయకులు



**సంగెం,మార్చి22(ప్రజాజ్యోతి):**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డికి ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు శనివారం రోజున విజయచందర్ రెడ్డి నివాసంలో కలిసి పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బిజెపి మహిళా మోర్చ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ పురోహిత్ సంగీత,బిజెపి నాయకులు ముల్క ప్రసాద్,దయ్యాల దేవరాజు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల కార్యక్రమం

**పర్వతగిరి, మార్చి 22 (ప్రజాజ్యోతి)**



పర్వతగిరి మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో, తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం రోజు వర్షపు నీటిని భూమిలో ఇంక డానికి ఇంకుడు గుంతలకు ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాలో తు శంకర్ నాయక్, తహసీల్దార్ వెంకట స్వామి, ఎంపిఓ పాక శ్రీనివాస్, అనిల్ రావు, మండల కార్యాలయం సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం

**హసన్ పర్తి, మార్చి-22(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలవికాస హసన్ పర్తి మండల మహిళ కోఆర్డినేటర్ అలువాల శోభ హాజరై మాట్లాడుతూ సకల చరాచర జీవకోటికి ప్రాణదారం అయిన నీరు అలాంటి నీటిని పొదుపుగా వాడుకోవాలి, ఈ భూ ప్రపంచంలో ప్రతి ప్రాణి జీవించడానికి నీరు అవసరం, అదేవిధంగా ప్రతి మనిషికి ప్రతిరోజు ఐదు లీటర్ల నీళ్లు తాగడానికి పరిశుభ్రమైన నీరు అవసరం,అదే విధంగా 50 లీటర్లు ఇంటి అవసరాలకు, ఇతర ఇతర అవసరాలకు 200 లీటర్లు ప్రస్తుతం కావాలి కానీ ఇక్కడ పరిశుభ్రమైన నీరు లభించక ప్రతి సంవత్సరము 14 లక్షల మంది మరణించడం జరుగుతున్నది 20 50 సంవత్సరాల వరకు 55% మందికి పరిశుభ్రమైన నీరు లభించని పరిస్థితి రానున్న రోజుల్లో ఏర్పడుతుందని ఐక్యరాజ్యసమితి నివేదికలు తెలియజేస్తున్నాయి. నిత్య జీవితంలో ఇంతటి ప్రధానమైన నీటిని రాబోయే తరాలకు అందించాలంటే మనం ప్రతి నీటి బొట్టు ను పొదుపుగా వాడుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది ఎందుకంటే భూమిపై 70% నీరు ఉన్నప్పటికీ దానిలో 20% మాత్రమే మంచినీటి చెరువులు బావులు, నదులు ఉన్నాయి వాటి ద్వారా మనకు త్రాగడానికి నీరు లభిస్తున్నది ఇప్పుడున్న పరిస్థితులలో పెరుగుతున్న జనాభా ప్రకారం అవసరాలకు నీరు సరిపోవడం లేదు అంతేకాక ంండా మారుతున్న జీవనశైలి పెరుగుతున్న కాలుష్యం ఉష్ణోగ్రతలు వాతావరణం లో మార్పులు పెరిగి భూమి లోపల నీటిని పీల్చి వేస్తున్నాయి. తద్వారా భూగర్భ జలాలు అంతరించిపోతున్నాయి. ఈ వాతావరణ కాలుష్యం వలన రాను రాను వర్షాలు కురియక నీటి ఎద్దడి తీవ్రమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి కాబట్టి ప్రకృతి సిద్ధమైన నీటిని వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రస్తుతం ఇప్పుడున్న పరిస్థితుల్లో మానవులు త్రాగడానికి నీరు లేక నీటిని ఫిల్టర్ చేయబడిన క్యాన్లను బాటిల్లను నీటిపై ఎక్కువగా ఆధారపడడం చూస్తూనే ఉన్నాం కనుక మనమందరం ఈ విషయమును తీవ్రంగా తీసుకొని నీటిని చుక్క, చుక్కాగా పొదుపు చేసి భావితరాలకు అందించవలసిన బాధ్యత ఉందని నీటిని ఈ రకంగా పొదుపు చేయవచ్చు ఒకటి నల్లాల నుండి నీరును కారిపోకుండా జాగ్రత్తలు, రెండు ఇంట్లో అవసరాలకు నీటిని పొదుపుగా వాడుకోవాలి,




మూడు మనం కాళ్లు చేతులు కడిగిన నీళ్లను బట్టలు ఉతికిన నీళ్లను పెరటి లోని చెట్లకు మళ్లించాలి, నాలుగు వాన నీటిని సంరక్షించుటకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి, ఐదు మనము పండ్లు తోముకున్నప్పుడు స్నానం చేసినప్పుడు షవర్ లను వాడకుండా బకెట్లను ఉపయోగించాలి, ఆరు వాన నీటిని చెరువులలోనికి కాలువలలోనికి మళ్ళించాలి, ఏడు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పరిశుభ్రమైన నీరు మనకు లభిస్తుంది, ఎక్కడపడితే అక్కడ మొక్కలను నాటి పెంచాలి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ జి శ్రీధర్, ఉపాధ్యాయులు పి శ్రీహరి, ఏ అనిత, బి శ్రీధర్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, బాలవికాస కోఆర్డినేటర్స్ అలువాల శోభ, పుల్ల పద్మ, గ్రూప్ లీడర్స్ రేణు కుంట్ల దీపిక, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి, మార్చి 22, ప్రజా జ్యోతి**



స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ,ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ తండ్రి సుంచు రాములు గత కొద్ది రోజుల క్రితం ఆనారోగ్యంతో మరణిం చగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,దశదినకర్మ సంస్కరణ సభలో పాల్గొన్న తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా సమ్మయ్య వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ మండల సీనియర్ నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య మండల పార్టీ నాయకులు మాందాటి సుదర్శన్ రెడ్డియువజన నాయకులు సత్తూరి నాగరాజు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయితే చర్యలు తప్పవు

**-డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ కుమార్.**

**లిమంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ.**



**మంగపేట మార్చి 22 ప్రజాజ్యోతి:**
అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయితే చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ కుమార్ మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను, వైద్య సిబ్బందిని హెచ్చరించారు. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారుల, వైద్య సిబ్బందికి సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్ ను, ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఎవరైనా వైద్య సిబ్బంది ఎలాంటి అనుమతి లేకుండా విధులకు హాజరు కానట్లయితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలని, నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని సూచించారు. ఆసుపత్రిలోని డ్రగ్స్ స్టోర్ ను పరిశీలించారు. అత్యవసర మందులు నిల్వ ఉంచుకోవాలని, లేనిచో జిల్లా స్టోర్ నుండి తెప్పించుకోవాలని, రాబోవు వేసవికాలంను దృష్టిలో పెట్టుకొని వడ దెబ్బతో పాటు ఎండ వేడిమి తీవ్రతకు సంబంధించి వచ్చే వారికి తగిన వైద్య సేవలు అందేలా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలి

**-మరిపెడ వ్యవసాయఅధికారి వీరాసింగ్**



**మరిపెడ,మార్చి22(ప్రజాజ్యోతి)**
వచ్చే వానకాలం సీజన్ వరకు అన్ని ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ షాపుల యజమానులు బిల్ బుక్ మెయింటైన్ చేయాలని,రైతులకు బిల్ తప్పనిసరిగా ఇవ్వాలని మరిపెడ ఏవో వీరాసింగ్ సూచించారు. శనివారం ఆయన మరిపెడ మండలంలోని గిరిపురం రైతు వేదికలో ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ దుకాణాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడు దుకాణ దారులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ పాస్ తప్పనిసరిగా తీసుకోవాలని,నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఉప్పల కృష్ణ,జనరల్ సెక్రటరీ హరిష్, కోషాధికారి సురేందర్,జాయింట్ సెక్రెటరీ ప్రసాద్,కార్యవర్గ సభ్యులు,ఫెర్టిలైజర్ యజమానులు పాల్గొన్నారు.